క్లుప్తంగా

భూపతిరెడ్డికి ముదిరాజ్‌ల మద్దతు



సిరికొండ: మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘ సభ్యులు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డికి మద్దతు ప్రకటించినట్లు మండలాధ్యక్షుడు కుందేళ్ల శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలో మంగళవారం సంఘం సమావేశం నిర్వహించి, ఆయన మాట్లాడారు. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మారుస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాకారం రవి, ఓబీసీ సెల్ కార్యదర్శి నర్సింగ్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఓటుహక్కు ఉన్న విద్యార్థులకు సెలవులివ్వాలి

నిజామాబాద్‌అర్బన్: ఓటు హక్కు ఉన్న హాస్టల్ విద్యార్థులకు సెలవులు ఇచ్చి ఇంటికి పంపాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలోని ఎన్‌ఆర్ భవన్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇంటర్, డిగ్రీ గురుకులలో, కార్పొరేట్ జూనియర్ కాలేజ్ హాస్టల్స్‌లో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్క విద్యార్థికి సెలవులు ఇచ్చి ఇంటికి పంపే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు నిఖిల్, దేవిక, రవీందర్, ఆకాష్, హన్మాండ్లు, మనోజ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



జక్రాన్‌పల్లి: మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పడకల్‌లో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పుప్పాల శ్రీనివాస్, కొలిప్యాక్‌లో మాజీ ఎంపీపీ దీకొండ హరిత ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నట్ట బోజన్న, నాయకులు రాజు, శ్రీనివాస్‌రెడ్డి, బాలయ్య, గంగారెడ్డి, బాలకిషన్, దేవరాజ్,అన్వేష్‌రెడ్డి, సురేష్, రాజమల్లు, నిట్ శేఖర్, పోతే రాజు, రాకేష్, క్రాంతి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి మరో అవకాశం ఇవ్వండి



నిజామాబాద్‌నాగారం: రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి మరో అవకాశం ఇచ్చి, గెలిపించాలని పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ దాదాన్నగారి మధుసూదన్‌రావు పేర్కొన్నారు. నగరంలోని ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి జిల్లాకు చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. పార్టీ నాయకులు నాగరాజు, సాయి ప్రసాద్, కవితా రెడ్డి, వరలక్ష్మి, మానస, రజిత పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



మోపాల్: మండలంలోని న్యాల్‌కల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు రమణారావుతో పాటు మరో 20 సభ్యులు మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రావు, నరేష్ నాయక్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు ఉమాపతిరావు, నాగేశ్వర్‌రావు, సాగర్, సతీష్‌రావు, నీలం గంగారాం, శ్రీధర్ పాల్గొన్నారు.

కేశ్‌పల్లిలో వైద్య శిబిరం



జక్రాన్‌పల్లి: మండలంలోని కేశ్‌పల్లిలో మంగళవారం పడకల్ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయుర్వేద వైద్యురాలు లలిత రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. సర్పంచ్ మైదం మహేశ్వర్, ఎంపీటీసీ గంగాధర్, ఉపసర్పంచ్ భాస్కర్‌గౌడ్, జీపీ కార్యదర్శి శ్రీధర్, ఫార్మసిస్టు వరలక్ష్మి, ఏఎన్ఎం సుజాత, మహేందర్, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

బిగాలను గెలిపిస్తే మరింత అభివృద్ధి





నగరంలో నిర్వహించిన రోడ్‌షోలో అభివాదం చేస్తున్న ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా, మేయర్ నీతూకిరణ్.. పాల్గొన్న పార్టీ నాయకులు, ప్రజలు

- ప్రతిపక్షాల అసత్య ప్రచారాలు నమ్మొద్దు
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- నగరంలో బీఆర్ఎస్ శ్రేణుల రోడ్‌షో

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా బిగాల గణేశ్‌గుప్తాను మరోసారి గెలిపిస్తే నగరం మరింత అభివృద్ధి చెందుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గణేశ్‌గుప్తాకు మద్దతుగా నిజామాబాద్‌లో బీఆర్ఎస్ శ్రేణులు రోడ్ షో, ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కవిత పాల్గొని మాట్లాడారు. గత పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో నిజామాబాద్ అద్భుతంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేస్తారని, తప్పుడు మాటలు మాట్లాడుతారని, వాటికి ప్రజలు మోసపోవద్దని కోరారు. ఎన్నికల ప్రచారం ముగిసిందని, ఇక ప్రతిపక్షాల విష ప్రచారం ప్రారంభమవుతుందని, కాబట్టి విష ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. పిల్లల భవిష్యత్ గురించి ఆలోచించి బీఆర్ఎస్ పార్టీకి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనన్ని ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దని తెలిపారు. "రాహుల్ గాంధీకి సవాలు చేస్తున్నాను. ఆయన చేస్తున్న తప్పుడు ప్రచారం నిజం కాదని తేలితే రాహుల్ గాంధీ రాజకీయాల నుంచి తప్పుకోవాలి. ఒకవేళ ఆయన చెప్పింది నిజమంటే నేను కూడా రాజకీయాల నుంచి తప్పుకుంటా" అని వ్యాఖ్యానించారు. ఎన్నికలు పూర్తయిన వెంటనే రేషన్ కార్డులను సరిదిద్ది కొత్త కార్డులు జారీ చేసిన తర్వాత రైతు బీమా తరహాలో పేదలకు రూ. 5లక్షల మేర కేసీఆర్ రక్ష పేరిట బీమా పథకాన్ని అమలు చేస్తామని, రూ. 15 లక్షల వరకు ప్రైవేటు ఆస్పత్రిలో వైద్య చికిత్స చేయించుకునే సౌకర్యాన్ని కల్పించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని పేర్కొన్నారు. ఎన్నికల్లో గణేశ్‌గుప్తాను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

మరోసారి ఆశీర్వదించండి..

గత 9 సంవత్సరాలుగా నిజామాబాద్ నగరం ప్రశాంతంగా ఉందని, అభివృద్ధిలో సైతం ముందుందని... మళ్లీ ఆశీర్వదించి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించాలని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా తెలిపారు. నగరం శాంతియుతంగా ఉండటం కోసం కారు గుర్తుకి ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మేయర్ నీతూకిరణ్, మాజీ మేయర్ ఆకుల సుజాత, సుజిత్ సింగ్ ఠాకూర్, సూదం రవి చందర్, సత్య ప్రకాష్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- బీఆర్ఎస్ అర్బన్ అభ్యర్థి బిగాల

నిజామాబాద్‌నాగారం: ప్రజలు ప్రతిపక్ష పార్టీల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాల్లో ఫేక్ ప్రచారాలు చూసి నమ్మవద్దని ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా తెలిపారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన మాట్లాడారు. నగరంలో ఒక వర్గం వారు ఇంకో వర్గం వారిపై దాడిచేశారని ఇంకొక వర్గం ఒక వైపునే ఉన్నారనే ప్రచారాన్ని చేస్తున్నాయన్నారు. నగరంలో 9 సంవత్సరాలలో గంగజమున తెహజీబ్ సంస్కృతీ నెలకొందన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలు అమలు కోసం, అభివృద్ధిలో నిజామాబాద్ నగరం మరింత ముందుకు వెళ్లడానికి మరోసారి నన్ను ఆశీర్వదించాలని కోరారు. మాజీ రెడ్కో చైర్మన్ అలీం, ప్రభాకర్‌రెడ్డి, అబ్దుల్ కుద్దుస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిగాల గణేశ్‌గుప్తా

ఇందూరు ప్రజలకు అండగా ఉంటా

- నగరాన్ని స్మార్ట్ సిటీగా మారుస్తా..
- నిజామాబాద్ అర్బన్ బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా



నగరంలో ధన్‌పాల్‌ను గజమాలతో సత్కరిస్తున్న బీజేపీ నాయకులు

సుభాష్‌నగర్: తనను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా గెలిపిస్తే కబ్జాలు, కమీషన్లు, అవినీతికి తావు లేకుండా పాలన చేస్తానని, ప్రజలకు అండగా ఉంటానని నిజామాబాద్ అర్బన్ బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా పేర్కొన్నారు. నగరంలోని కంఠేశ్వర్ ఆలయం నుంచి బీజేపీ నాయకులు మంగళవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు డివిజన్లలో నాయకులు గజమాలలతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ధన్‌పాల్ మాట్లాడుతూ.. ఇందూరు ప్రజలు కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పాదాభివందనం చేస్తున్నానని తెలిపారు. నగరాన్ని స్మార్ట్‌సిటీగా మారుస్తానన్నారు. కులమతాలకతీతంగా ప్రతిఒక్కరికీ అందుబాటులో ఉండి సేవ చేసే భాగ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా బీజేపీ కార్యకర్తలు, వారి కుటుంబాలకు అండగా ఉంటానని తెలిపారు. ధన్‌పాల్ గెలిస్తే ప్రతి హిందువు, బీజేపీ కార్యకర్తలు, ప్రజలు గెలిచినట్లేనని స్పష్టంచేశారు. బీజేపీ నగరంలో తొమ్మిదిన్నరేళ్లలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా చేసిన కబ్జాలు, కమీషన్లు, అవినీతిని ప్రజలెవరూ మర్చిపోరని, వారి ఉసురు తగులుతోందన్నారు. ఇన్ని రోజులు ప్రచార కార్యక్రమంలో బూత్‌స్థాయిలో పని చేసిన కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నగర ప్రజలు, మేధావులు, ఉద్యోగులు, యువకులు ఆలోచించి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య, నాయకులు, కార్పొరేటర్లు న్యాలం రాజు, పంచరెడ్డి లింగం, స్రవంతిరెడ్డి, నాగోళ్ల లక్ష్మీనారాయణ, పంచరెడ్డి ప్రవళిక శ్రీధర్, మాస్టర్ శంకర్, చందుపట్ల వనిత శ్రీనివాస్, సుక్క మధు, మెట్టు విజయ్, పంచరెడ్డి లావణ్య, ఎర్రం సుధీర్, బంటు వైష్ణవి, బూర్గుల ఇందిరా వినోద్, ఇప్పకాయల సుమిత్ర కిషోర్, పుట్ట వీరేందర్, రోషన్, గడ్డం రాజు పాల్గొన్నారు.



నగరంలో బీజేపీ శ్రేణుల బైక్ ర్యాలీ

గెలిచిన తర్వాత అభివృద్ధి చూపిస్తా

- అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ



గంజ్‌లో మహిళను ఓటు వేయమని అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ



స్ట్రీట్‌కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న షబ్బీర్‌అలీ

ఖలీల్‌వాడి: నిజామాబాద్ అర్బన్‌లో పక్కాగా గెలుస్తున్నా.. ప్రజలు చూపిస్తున్న అభిమానం చూస్తే నమ్మకం కలిగిందని, గెలిచిన తర్వాత అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ తెలిపారు. నగరంలోని నలంద స్కూల్, గంజ్, గోల్డ్ మార్కెట్‌లో మంగళవారం ఆయన పాదయాత్ర నిర్వహించి, స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. వ్యాపారులను కలుస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ అందరిని పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. పలువురు ఓటమి భయంతో మతం ముసుగులో కుట్ర చేస్తున్నారని తెలిపారు. నగర ప్రజలు అన్ని చూస్తున్నారని, కాంగ్రెస్ కార్యకర్తలు రెండు రోజుల సమన్వయంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరితో ఓటు వేయించే బాధ్యత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తీసుకోవాలన్నారు. ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇల్లు కట్టించే బాధ్యత నాదని తెలిపారు. అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డులు అందిస్తామని, దీనితోపాటు కొత్త పెన్షన్లు కూడా ఇస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తుందని ఇందులో కేసీఆర్ ఫ్యామిలీ కొట్టుకుపోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలకు తను గ్యారంటీ ఉంటానని చెప్పారు. వ్యాపారుల సమస్యలపై ఏరోజు కూడా ఎమ్మెల్యే దృష్టి సారించలేదన్నారు. దోపిడీ, కబ్జాలు సెటిల్మెంట్లు తప్ప అభివృద్ధి విషయమే తెలియదన్నారు.

న్యాయవాదుల సంక్షేమానికి పెద్దపీట

న్యాయవాదుల సంక్షేమానికి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని షబ్బీర్‌అలీ పేర్కొన్నారు. నగరంలోని వంశీ ఇంటర్నేషనల్ హోటల్‌లో నగర న్యాయవాదులతో ఆయన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే న్యాయవాదుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. ఈ ఎన్నికల్లో న్యాయవాదులు నాకు మద్దతు ప్రకటించడం హర్షణీయమన్నారు. న్యాయవాదులు తమ సన్నిహితులు, కుటుంబ సభ్యులు, బంధువులు అందరితో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయించాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఖలీల్‌వాడి: నగరంలోని మున్నూరుకాపు సంఘంలో నగర నిరుద్యోగ విద్యార్థి యువకులతో షబ్బీర్ అలీ సమావేశమై వారి మద్దతు కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగాలు లేక యువత పెడదారి పడుతున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలను ఇస్తానని హామీ ఇచ్చి గద్దెనెక్కిన మోదీ ప్రభుత్వం అసలు ఆ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత మన ఉద్యోగాలు మనకే అని చెప్పిన కేసీఆర్ ఉద్యోగాల నోటిఫికేషన్లు వేయాలని యువకులు ఉద్యమాలు చేస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన అభయహస్తం మేనిఫెస్టోలో జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించిందన్నారు.

తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి



గూపన్‌పల్లిలో మాట్లాడుతున్న భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్/డిచ్‌పల్లి: ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని రూరల్ పార్టీ అభ్యర్థి భూపతిరెడ్డి పేర్కొన్నారు. రూరల్ మండలంలోని మాధవనగర్, కేశాపూర్, ముబారక్‌నగర్, తారకరాంనగర్ గ్రామాల్లో మంగళవారం భూపతి రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భూపతిరెడ్డి మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రజా సంక్షేమాన్ని మరిచి కమీషన్ల కోసం పనిచేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పైరవీకారుల పని ఉండదని పాలన పారదర్శకంగా నిర్వహిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. బాజిరెడ్డికి తొమ్మిదిన్నర ఏళ్ల అధికారం ఇచ్చారని తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే రూరల్ గ్రామాలను అభివృద్ధి చేస్తానన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణను అప్పుల పాలు చేశారనిచ మిగులు నిధులు ఉన్న తెలంగాణను నిలువుగా దోచుకున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామన్నారు. అలాగే డిచ్‌పల్లి మండలంలోని అమృతాపూర్, దేవ్‌పల్లి, దేవ్‌నగర్, గొల్లపల్లి గ్రామాల్లో భూపతిరెడ్డి ప్రచారం నిర్వహించారు. గడీల శ్రీరాములు, ముప్ప గంగారెడ్డి, అమృతాపూర్ గంగాధర్, వాసుబాబు, ధర్మాగౌడ్, శ్యామ్‌సన్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

సిరికొండ: మండల కేంద్రానికి చెందిన సంతోష్ ఇల్లు ఇటీవల అగ్నిప్రమాదానికి దగ్ధమైంది. దీంతో బాధిత కుటుంబానికి మంగళవారం భారత జాగృతి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను అందజేశారు. జాగృతి కన్వీనర్ సాయిచరణ్, రాహుల్, జయానంద్, దాసు, ప్రేమ్, అఖిల్, భూపతి తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,700	వెండి (కిలో)	79,000
22 క్యారెట్స్	57,812		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	15	30	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	15	30	ఆలుగడ్డ	16	30
బీర్నీసుకాయ	50	70	గోబిగడ్డ	20	40
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	50
వంకాయ	10	20	బీట్‌రూట్	30	60
పాలకూర	10	20	కరివేపాకు	60	80
మెంతికూర	20	40	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	20	40
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2	ఆదికేశవ(తెలుగు)-10.40,1.35 7.25,10.30; సౌండ్ పార్టీ(తెలుగు)-4.30
స్క్రీన్-3	కోటా బొమ్మాళి పీఎస్(తెలుగు)-10.35, 4.25,7.40,10.25; మంగళవారం(తెలుగు)-1.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కోటా బొమ్మాళి పీఎస్(తెలుగు)-10.30; కీడా కోలా(తెలుగు)-1.30; ఆదికేశవ(తెలుగు)- 4.10,10.25; టైగర్-3(హిందీ)-7.00
స్క్రీన్-2	కోటా బొమ్మాళి పీఎస్(తెలుగు)-10.00, 1.00,7.10,10.10; మంగళవారం(తెలుగు)-4.00
స్క్రీన్-3	టైగర్-3(హిందీ)-12.25,3.50; పర్‌ఫ్యూమ్(తెలుగు)-7.15; మంగళవారం(తెలుగు)-10.10
స్క్రీన్-4	సౌండ్ పార్టీ(తెలుగు)-1.45; మాధవే మధుసూదనా(తెలుగు)-4.30; నెపోలియన్(ఇంగ్లీష్)-9.50
దేవి	ఆదికేశవ(తెలుగు)
నటరాజ్	కోట బొమ్మాళి పీఎస్(తెలుగు)
లలితామహల్	భగవంత్ కేసరి(తెలుగు)
విజయ్	మంగళవారం(తెలుగు)

బీఆర్ఎస్ హామీలన్నింటిని నెరవేరుస్తా

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



బర్ధీపూర్‌లో మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్

డిచ్‌పల్లి: ఎన్నికల్లో తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ ఖచ్చితంగా నెరవేరుస్తానని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి గెలిపిస్తే నట్టేట ముంచుతారని వారు చెప్పే మాయమాటలకు ప్రజలు మోసపోవద్దన్నారు. మండలంలోని బర్ధీపూర్, గొల్లపల్లి, నడిపల్లితండాలో మంగళవారం బాజిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు ఆయనకు మంగళహారతులు, బోనాలు, చేపల వలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా బాజిరెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఇస్తున్న ఉత్తుత్తి హామీలు అమలుకు నోచుకోవని, వారివి మోసపూరిత వాగ్దానాలని విమర్శించారు. ధర్మారం(బి) గ్రామానికి గతంలో సీఎం కేసీఆర్‌ను తీసుకువచ్చి రూ.5 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తుచేశారు. మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత గ్రామంలో ఇళ్లు లేని పేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చి నిర్మాణం కోసం డబ్బులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, సర్పంచులు నీరడి సృజన, లింగం, ఎంపీటీసీలు కృష్ణరెడ్డి, సాయిలు, జెడ్పీటీసీ దాసరి ఇందిర లక్ష్మీనర్సయ్య, పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ గజవాడ జైపాల్, సీనియర్ నాయకులు పద్మరావు, నారాయణరెడ్డి, మోహన్‌రెడ్డి, కృష్ణ, శ్రీనివాస్, విఠల్, అమీర్, ఆనంద్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్ ర్యాలీలో పాల్గొన్న ప్రజలు

జ్యోతిరావుపూలేకు ఘన నివాళి



సిరికొండ: సామాజిక విప్లవోద్యమ పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలేకు ఉపాధ్యాయులు ఘన నివాళి అర్పించారు. మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో మంగళవారం పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పూలే చిత్రపటానికి ప్రిన్సిపాల్ నర్సయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లిలో బీజేపీ బైక్ ర్యాలీ



జక్రాన్‌పల్లి/డిచ్‌పల్లి: జక్రాన్‌పల్లిలో బీజేపీ నాయకులు మంగళవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో నిజామాబాద్ రూరల్ బీజేపీ అభ్యర్థి దినేష్ కులాచారి పాల్గొన్నారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ నాయకులు బైక్ ర్యాలీలు చేపట్టారు. అలాగే డిచ్‌పల్లి మండలంలోని గొల్లపల్లి, అమృతాపూర్, వడ్డెరకాలనీ గ్రామాల్లో దినేష్ కుమార్ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక బిడ్డగా తనను ఈ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి, తనను ఆశీర్వదించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, వెంకటరమణ, వైస్ ఎంపీపీ కులాచారి శ్యాంరావు, బాలయ్య, నర్సింగరావు, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కిషన్ నాయక్, నాయకులు జగడం పోశన్న, కార్తీక్, కొప్పు రాజేందర్, అశోక్, కన్నెపల్లి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.